# TENTH CLASS MODEL PAPER

## PUBLIC EXAMINATIONS - 2020

## TELUGU PAPER - II

**TIME: 2 Hrs. 45 Min.** **(First Language)** **Max. Marks: 40**

**పార్ట్ – A**

సమయం: 2 గం. మార్కులు: 20

**సూచనలు: i)** మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదవండి. మిగతా 2 గంటల సమయంలో పార్ట్ – A జవాబులు రాయండి.

**I. అవగాహన – ప్రతిస్పందన (20 మార్కులు)**

**అ) కింది గద్యాన్ని చదివి ఇచ్చిన కీలకపదాలకు ఒక పదంలో లేదా వాక్యంలో సమాధానం రాయండి. 5 × 1 = 5**

ప్రయాణం సాగుతున్నది. మలద, కరూశ అనే జనపదాలకు చేరుకున్నారు. ఇంద్రుడి అనుగ్రహ విశేషం చేత ఈ ప్రాంతాలు ధనధాన్య సమృద్ధిని కలిగి ఉండేవి. కానీ తాటక అనే యక్షిణి ఈ ప్రాంతాలకు వచ్చి విధ్వంసాన్ని సృష్టించింది. పుట్టుకతోనే వేయి ఏనుగుల బలం కలిగిన ఈమెను ఎవరూ ఎదిరించలేకపోతున్నారు. అగ్నికి ఆజ్యం తోడైనట్లు ఈమెతో పాటు ఈమె కుమారుడు మారీచుడు విరుచుకుపడుతూ ఈ జనపదాలను అతలాకుతలం చేస్తున్నాడు. దుష్టురాలైన తాటకను వధించమని రాముడితో అన్నాడు విశ్వామిత్రుడు. ఒక్క క్షణం రాముడు మౌనముద్ర దాల్చాడు. రాముడి భావం గ్రహించాడు విశ్వామిత్రుడు. స్త్రీని ఎలా చంపాలనే సంశయం వద్దు. అధర్మపరాయన అయిన తాటకను చంపితే దోషం రాదని కర్తవ్యం ఉపదేశించాడు. వెంటనే రాముడు దృఢనిశ్చయుడై అంజలి ఘటించాడు. 'మీరు చెప్పినట్లుగా నడచుకొమ్మని మా నాన్నగారు నన్ను ఆదేశించారు. వారి ఆజ్ఞ నాకు శిరోధార్యమ'ని పితృవాక్య పరిపాలనాసక్తిని చాటాడు.

| క్ర.స. | కీలకపదం | వివరణ |
|---|---|---|
| 1 | జనపదం | |
| 2 | ధనధాన్య సమృద్ధి | |
| 3 | మౌనముద్ర | |
| 4 | విధ్వంసం | |
| 5 | శిరోధార్యం | |

**ఆ) కింది గద్యాన్ని చదివి ఇచ్చిన పదాలను సరైనవాటితో జతపరచండి. 5 × 1 = 5**

వివాహమొక పవిత్రబంధం. భారతీయ కుటుంబ వ్యవస్థకిది పునాది. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే దర్పణం. జన్మించిన ప్రతి వ్యక్తీ రుణత్రయ విముక్తుడు కావాలి. వేదవేదాంగాలు చదివి ఋషిరుణం, యజ్ఞయాగాది క్రతువులు ఆచరించి దేవ రుణం, సత్సంతానానికి జన్మనిచ్చి పితృరుణం తీర్చుకోవాలి. అందుకు బ్రహ్మచర్యాశ్రమాన్ని వదిలి గురువు అనుమతితో గృహస్థాశ్రమాన్ని స్వీకరించాలి. బ్రహ్మచర్య, వానప్రస్థ, సన్యాస ఆశ్రమవాసులకు గృహస్థులే ఆశ్రయాన్ని కల్పిస్తారు. కాబట్టి చతరాశ్రమాల్లో గృహస్థాశ్రమమే ఉత్కృష్టమైంది. 'కెలకులునున్నతంగేటి జున్ను గృహమేధి' అని గృహస్థ ధర్మాన్ని గురించి మనుచరిత్రం చక్కగా వివరించింది.

**6.** కుటుంబ వ్యవస్థకు పునాది ( ) ఎ) గృహస్థాశ్రమం

**7.** రుణత్రయం ( ) బి) వివాహం

**8.** శ్రేష్ఠమైన ఆశ్రమం ( ) సి) మనుచరిత్ర

**9.** గృహస్థ ధర్మాన్ని తెలిపేది ( ) డి) యజ్ఞయాగాది క్రతువులతో

**10.** దేవరుణం తీరేది ( ) ఇ) ఋషిరుణం, దేవరుణం, పితృరుణం



www.eenadupratibha.net

ఇ) కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1 × 5 = 5

**11.** సిరిలేకైన విభూషితుండె .......... నీతి వాచస్పతీ!

(లేదా)

వేదపురాణ శాస్త్ర .......... ఘల్లుఘల్లనన్.

ఈ) కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5

కోతిబట్టి తెచ్చి కొత్త పుట్టముగట్టి
కొండముచ్చులెల్ల గొలిచినట్లు
నీతిహీనునొద్ద నిర్భాగ్యులుందురు
విశ్వదాభిరామ వినుర వేమ

**12.** కోతిని కొలిచేది ఎవరు?

**13.** నిర్భాగ్యులు ఉండేది ఎక్కడ?

**14.** కొత్త వస్త్రం కట్టేది ఎవరికి?

**15.** నిర్భాగ్యులు అనే పదాన్ని ఎవరికి పోలికగా ఉపయోగించారు?

**16.** పుట్టము అంటే ఏం అర్థమైంది?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

కింది ప్రశ్నల్లో రెండింటికి సరైన సమాధానాలు రాయండి. 2 × 5 = 10

**17.** మీ గురువు గొప్పదనాన్ని స్తుతిస్తూ అభినందన పత్రం తయారుచేయండి.

**18.** శ్రీనాథ మహాకవిని ఇంటర్వ్యూ చేయడానికి తగిన ప్రశ్నావళి తయారుచేయండి.

**19.** గోలకొండ పట్టణం ఏకపాత్రాభినయానికి సరిపడే మాటలు రాయండి.

## పార్ట్ – B

సమయం: 30 నిమిషాలు మార్కులు: 10

సూచనలు: **i)** సరైన సమాధానాలను A, B, C, D లతో ప్రశ్నపత్రంలోని నిర్దేశించిన బ్రాకెట్లలో రాయండి.

**ii)** పార్ట్ – B ని పూర్తిచేసిన తర్వాత పార్ట్ – A జవాబుపత్రంతో జతచేయండి.

## III. భాషాంశాలు (వ్యాకరణం)

కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. $20 \times \frac{1}{2} = 10$

**1.** ఆ + దానవేంద్రుడు – సంధిపదంగా మారిస్తే ( )

A) ఆదానవేంద్రుడు B) ఆద్దానవేంద్రుడు C) ఆధానవేంద్రుడు D) అద్దానవేంద్రుడు

**2.** అకారానికి ఏ, ఐ లు పరమైతే ఐకారం, ఓ, ఔ లు పరమైతే ఔకారం ఏకాదేశమయ్యే సంధి ( )

A) గుణసంధి B) సరళాదేశ సంధి C) వృద్ధిసంధి D) సవర్ణదీర్ఘ సంధి

**3.** 'మానవకోత్తమ' పదాన్ని సంధి విడదీస్తే ( )

A) మా + నవకోత్తమ B) మానవక + ఉత్తమ C) మానవ + కోత్తమ D) మానవ + ఉత్తమ

**4.** 'అత్యద్భుతం' పదంలో జరుగుతున్న సంధి పేరు? ( )

A) యణాదేశ సంధి B) సవర్ణదీర్ఘ సంధి C) ఇత్వసంధి D) వృద్ధిసంధి

5. 'హైదరాబాదు నగరం' పదానికి విగ్రహవాక్యం రాయండి. ( )

A) హైదరాబాదు నందు నగరం B) హైదరాబాదు యొక్క నగరం

C) హైదరాబాదు మరియు నగరం D) హైదరాబాదు అనే పేరుగల నగరం

6. విశేషణోభయపద కర్మధారయ సమాసానికి ఉదాహరణ ( )

A) శక్తియుక్తి B) పంచజనులు C) కొత్తబాట D) చిగురుబోడి

7. ఉభయపదార్థ ప్రాధాన్యం కలిగిన సమాసం ( )

A) ద్విగువు B) ద్వంద్వం

C) విశేషణోభయపద కర్మధారయం D) బహువ్రీహి

8. శ్రావణంలోని అభ్రం – ఈ విగ్రహవాక్యాన్ని సమాసంగా మారిస్తే ( )

A) శ్రావణపు అభ్రం B) శ్రావణమాసపు అభ్రం C) శ్రావణాభ్రం D) శ్రావణం అభ్రం

9. అర్థాలంకారం కానిది ( )

A) ఉత్ప్రేక్ష B) యమకం C) శ్లేష D) అతిశయోక్తి

10. రైతులు రుణాల కోసం చకోరపక్షుల్లా ఎదురుచూస్తున్నారు. ఇందులోని అలంకారం ( )

A) ఉపమా B) రూపకం C) స్వభావోక్తి D) అతిశయోక్తి

11. ఛేకాను ప్రాసకు ఉదాహరణ ( )

A) నల్లపిల్ల మెల్లమెల్లగా వెల్లుతుంది B) కంజాక్షునకు గాని కాయంబు కాయమే!

C) మోహన మోహనమైన రూపం గలది D) ఉదయాన లేస్తా! పరుగులు తీస్తా!

12. జాతి గుణాలతో సహజసిద్ధంగా వర్ణింపబడే అలంకారం ( )

A) అతిశయోక్తి B) ఉపమా C) శ్లేష D) స్వభావోక్తి

13. ప్రతిపాదంలో 'న జ భ జ జ జ ర' గణాలు వచ్చే పద్యం ( )

A) ఉత్పలమాల B) శార్దూలం C) మత్తేభం D) చంపకమాల

14. కిందివాటిలో 'నగణం' ( )

A) IIU B) UII C) UUU D) III

15. ప్రతి పెద్దపాదంలో వరుసగా 6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు వచ్చే పద్యం ( )

A) సీసం B) తేటగీతి C) ఆటవెలది D) సీసం, ఆటవెలది

16. కిందివాటిలో ప్రాసనియమం లేని పద్యం? ( )

A) శార్దూలం B) చంపకమాల C) ఆటవెలది D) మత్తేభం

17. శ్రీవర్ష్ బడికి వెళ్లాడు. శ్రీవర్ష్ గుడికి వెళ్లాడు. ఈ వాక్యాన్ని సంయుక్త వాక్యంగా మారిస్తే ( )

A) శ్రీవర్ష్ బడికి వెళ్లి, గుడికి వెళ్లాడు.

B) శ్రీవర్ష్ బడికి వెళ్లాడు, గుడికి వెళ్లాడు.

C) శ్రీవర్ష్ బడికి, గుడికి వెళ్లాడు.

D) శ్రీవర్ష్ బడికి, శ్రీవర్ష్ గుడికి వెళ్లాడు.

www.eenadupratibha.net

**18.** "మేము ఆడవాళ్లను గౌరవిస్తాం" అని యువకులతో ఎస్సై ప్రమాణం చేయించాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మారిస్తే ( )

A) మేము ఆడవాళ్లను గౌరవిస్తామని యువకులతో ఎస్సై ప్రమాణం చేయించాడు.

B) తాము ఆడవాళ్లను గౌరవిస్తామని యువకులతో ఎస్సై ప్రమాణం చేయించాడు.

C) "తాము ఆడవాళ్లను గౌరవిస్తాము" అని యువకులతో ఎస్సై ప్రమాణం చేయించాడు.

D) "మేము ఆడవాళ్లను గౌరవిస్తాము అని యువకులతో ఎస్సై ప్రమాణం చేయించాడు"

**19.** లత బాగా చదివింది. లత ఉన్నతమైన గ్రేడు పొందింది. ఈ వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మారిస్తే ( )

A) లత బాగా చదివింది కాబట్టి ఉన్నతమైన గ్రేడు పొందింది.

B) లత బాగా చదివి, ఉన్నతమైన గ్రేడు పొందింది.

C) లత బాగా చదివింది. ఉన్నతమైన గ్రేడు పొందింది.

D) లత బాగా చదివి, లత ఉన్నతమైన గ్రేడు పొందింది.

**20.** నా చేత సినిమా చూడబడింది. ఈ వాక్యాన్ని కర్తరి వాక్యంగా మారిస్తే ( )

A) నా చేత సినిమా చూశాను.

B) సినిమా నా చేత చూడబడింది.

C) నేను సినిమా చూడబడింది.

D) నేను సినిమా చూశాను.

**పార్ట్ - B సమాధానాలు**

1-D; 2-C; 3-B; 4-A; 5-D; 6-A; 7-C; 8-C; 9-B; 10-A; 11-C; 12-D; 13-D; 14-D; 15-A; 16-C; 17-C; 18-B; 19-B; 20-D.

www.eenadupratibha.net
www.eenadupratibha.net